జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 31 మార్చి 2026 పేజీలు : 14






2 లో..

దివ్యాంగులకు అన్నదానం

# అండర్‌పాస్..
# అగచాట్ల పాస్!

2 లో..



- ఎల్లంబావి ( కొయ్యలగూడెం )వద్ద వాహనదారుల అవస్థలు
- ఇరుకైన మార్గం.. గంటల తరబడి ట్రాఫిక్ నిలిచివేత
- అత్యవసర వాహనాలకూ తప్పని ఇబ్బందులు
- శాస్త్రీయ పరిష్కారంపై అధికారుల నిర్లక్ష్యం

చౌటుప్పల్, మార్చి 30 ( ప్రజా జ్యోతి )

అది జాతీయ రహదారిపై ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు నిర్మించిన అండర్‌పాస్. కానీ, నేడు అది వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. చౌటుప్పల్ మండలం ఎల్లంబావి వద్ద నిర్మించిన ఈ వన్‌వే అండర్‌పాస్ ప్రస్తుతం అశాస్త్రీయ నిర్మాణానికి నిలువుటద్దంగా మారింది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ కీలక ప్రాంతంలో, ప్రణాళికా లోపం వల్ల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.

## నిడమానూరులో హెచ్ పిసి వ్యాక్సినేషన్

నిడమానూరు, మార్చి 30(ప్రజాజ్యోతి):నిడమానూరు పీహెచ్సీలో గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పిసి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ,డాక్టర్ అరవింద్ లు కలిసి ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్లు నిండిన బాలికలందరూ ఈ టీకా తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా గర్భాశయ క్యాన్సర్ ముప్పును



తగ్గించేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతో కీలకమని, అర్హులైన బాలికలందరూ ఆరోగ్య కేంద్రానికి వచ్చి టీకా వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వో రమేష్ ,స్టెలా,గంటా సోమయ్య, తదితరులు,పాల్గొన్నారు

## బాధిత సమస్యల సత్వర
## పరిష్కారానికి కృషి

- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్
- జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం..
- తక్షణ విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

నల్గొండ మార్చి 30 (ప్రజా జ్యోతి)

నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల సమస్యలను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ స్వయంగా విని స్పందించారు. ప్రజలకు న్యాయం త్వరితగతిన అందేలా...మిగతా 2లో





2 లో..

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ మరియు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

# దివ్యాంగుల ఆశ్రమంలో గాయత్రి పుట్టినరోజు వేడుకలు

దివ్యాంగులకు అన్నదానం





**కోదాడ టౌన్, మార్చి30 (ప్రజా జ్యోతి):**

మేళ్లచెరువు మాజీ ఎంపీపీ కొట్టే పద్మ, సైదేశ్వర రావుల కుమార్తె గాయత్రి పుట్టినరోజు వేడుకలను సోమవారం కోదాడ సమీపంలోని అశోక్ నగర్ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. విలాసాలకు దూరంగా, మానసిక దివ్యాంగుల మధ్య తమ కుమార్తె పుట్టినరోజును జరుపుకోవడం తమకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు . ఈ సందర్భంగా ఆశ్రమంలోని దివ్యాంగులకు మరియు అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆశ్రమ పిల్లలందరూ గాయత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత సమస్యల సత్వర పరిష్కారానికి కృషి

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం..**

**తక్షణ విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మొత్తం 45 మంది బాధితులు తమ వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, ఇతర సామాజిక సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి ఫిర్యాదును జిల్లా ఎస్పి శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పి పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులకు ఆయన సూచించారు.

# అండర్‌పాస్.. అగచాట్ల పాస్!

**ఎల్లంబావి ( కొయ్యలగూడెం )వద్ద వాహనదారుల అవస్థలు**

**ఇరుకైన మార్గం.. గంటల తరబడి ట్రాఫిక్ నిలిచివేత**

**అత్యవసర వాహనాలకూ తప్పని ఇబ్బందులు**

**శాస్త్రీయ పరిష్కారంపై అధికారుల నిర్లక్ష్యం**

**చౌటుప్పల్, మర్చి 30 ( ప్రజా జ్యోతి )**

అది జాతీయ రహదారిపై ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు నిర్మించిన అండర్‌పాస్. కానీ, నేడు అది వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. చౌటుప్పల్ మండలం ఎల్లంబావి వద్ద నిర్మించిన ఈ వన్‌వే అండర్‌పాస్ ప్రస్తుతం అశాస్త్రీయ నిర్మాణానికి నిలువుటద్దంగా మారింది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ కీలక ప్రాంతంలో, ప్రణాళికా లోపం వల్ల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.

## పద్మవ్యూహంగా మారిన ప్రయాణం

ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ అండర్‌పాస్ వద్ద పరిస్థితి వర్ణనాతీతం. ఇరుకైన మార్గం కావడంతో ఒకేసారి రెండు వైపుల నుంచి వాహనాలు రావడంతో ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. పాఠశాల బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతున్నాయి. గంటల తరబడి వేచి చూడలేక వాహనదారులు ఒకరితో ఒకరు వాగ్వాదానికి దిగుతున్నారు. ఒక్కోసారి ఈ ట్రాఫిక్ గందరగోళం గంటలకు పైగా కొనసాగుతుండటంతో ఉద్యోగులు, విద్యార్థులు తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేకపోతున్నారు.

## పాణ సంకటంగా 'వన్‌వే'

అత్యవసర చికిత్స కోసం వెళ్లే అంబులెన్స్‌లు సైతం ఈ ట్రాఫిక్ ఉచ్చులో చిక్కుకుపోవడం ఆందోళన కలిగిస్తోంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించే సిబ్బంది లేకపోవడం, సరైన సూచికలు కరువవ్వడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చి ఆగిపోతున్నాయి. దీంతో నిమిషాల్లో ఆస్పత్రికి చేరాల్సిన రోగుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారుతున్నాయి.

## బురదమయం.. ప్రమాదకరం

వర్షం కురిసిందంటే చాలు ఈ అండర్‌పాస్ ఒక చిన్నపాటి చెరువును తలపిస్తోంది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నిలిచిన నీరు, పేరుకుపోయిన బురద వల్ల ద్విచక్ర వాహనదారులు



జారిపడి గాయాలపాలవుతున్నారు. రాత్రి వేళల్లో వెలుతురు లేకపోవడంతో ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతోంది.

## విస్తరణే మార్గం..

ప్రస్తుతం ఉన్న వన్‌వే అండర్‌పాస్‌ను రెండు వరుసలుగా (డబుల్ వే) విస్తరిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదని స్థానికులు, నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా తక్షణమే విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం..**

**నల్గొండ మార్చి 30(ప్రజా జ్యోతి)**

నల్గొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో రోడ్డు ప్రమాదాల నివారణ మరియు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలు మరియు వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు..రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత కలిగి ఉండాలి అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు పోలీస్ కళాబృందం మరియు చిన్నారుల నృత్యం ద్వారా ప్రత్యేక అవగాహన ప్రదర్శన నిర్వహించారు. యమధర్మరాజు వేషధారణలో కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియజేశారు. వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సందేశాన్ని ప్రజలకు చేరవేశారు. ఈ ప్రదర్శనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఎస్పీమాట్లాడుతూ..యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు రోడ్డు భద్రతపై సరైన మార్గదర్శకత్వం ఇవ్వాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా శిక్షార్హమని, అలాంటి చర్యలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.అదేవిధంగా, వాహనదారులు తమ వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి, ఎస్‌బి సిఐ రాము, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ విద్యార్థులు మరియు ఇతర వాహనదారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల అరెస్టులు -- అసెంబ్లీ ముట్టడిని అడ్డుకున్న పోలీసులు



గరిడేపల్లి,మార్చి 30(ప్రజా జ్యోతి):

అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులను గరిడేపల్లి పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేయడం ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ సర్పంచులు,పార్టీ ముఖ్య నాయకులను అడ్డుకోవడంపై బిఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అభివృద్ధి పనులు పూర్తి చేసినప్పటికీ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంద ని ఆరోపిస్తూ,ప్రజాస్వామ్య హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కీతా రామారావు,మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ,పిడమర్తి అంజి,మామిడి వెంకటేశ్వర్లు,కీతా నాగరాజు,నగేష్, చిట్యాల,లింగయ్య,కాశి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్కు దీక్షకు తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

## హామీల అములులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ




కోదాడ టౌన్,మార్చి30 (ప్రజా జ్యోతి):

కోదాడ మాదిగలకు ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న నిరాహార దీక్షకు కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ హామీలను ప్రభుత్వం విస్మరించిందని మాదిగలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించేలా ప్రభుత్వం వెంటనే కార్యాచరణను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, జిల్లా కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాస్ మాదిగ , జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె పోగు స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి బల్గోరి హుస్సేన్ , జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు. ఎమ్మెస్ ఎఫ్ నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు, నియోజకవర్గ యువసేన నాయకులు యలమర్తి ఉపేందర్, పోలంపల్లి గురుస్వామి, పిడమర్తి బాల సైదులు, మాతంగి అఖిల్, మిట్టగనుపుల పండు, లింగారావు, బొల్లెపశీగు రాజేష్, కుడుముల చింటూ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా గట్ల నరసింహారావు విజయం



కోదాడ టౌన్,మార్చి30(ప్రజా జ్యోతి):

కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో గట్ల నరసింహారావు ఘన విజయం సాధించారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో మొత్తం 105 ఓట్లు పోలవ్వగా, నరసింహారావుకు 63 ఓట్లు ఆయన ప్రత్యర్థి ఉయ్యాల నరసయ్యకు 41 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లకుండా పోగా, 22 ఓట్ల మెజారిటీతో నరసింహారావు విజేతగా నిలిచినట్లు ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ అధికారి రామకృష్ణారావులు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడికి పలువురు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శరత్ బాబు, సిలివేరు వెంకటేశ్వర్లు, నవీన్, శ్రీధర్, రహీం, ధనలక్ష్మి, దుర్గా, హేమలత, రంజాన్ పాష,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్షులుగా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా సిద్దులు





ఆలేరు మార్చి 30 ప్రజా జ్యోతి

అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్షులుగా శిఖలం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల సిద్దులు కార్యవర్గ సభ్యులుగా పద్మ సుదర్శన్, ఇక్కిరి సహదేవ్ ,మామిడాల బాల మల్లేష్, మాలోతు మోతిలాల్ మారిజోడు సిద్దేశ్వర్ , ఉదయ్, కో అష్షన్ మొత్తం 9 మందితో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 10 11 తేదీలలో అరుణోదయ సంస్కృతిక సమైక్య తెలంగాణ రాష్ట్ర ఏడవ మహాసభలు హైదరాబాదులో జరుగుతున్నాయని రాష్ట్ర మొత్తం నుండి అరుణోదయ కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొంటారని ముందు రోజు కళాకారుల ప్రదర్శన ఉంటుందని ప్రజా కళా రంగంలో సాంస్కృతిక రంగంలో అనుభవమున్న మేధావులు కళా రంగ ప్రముఖులు ఈ మహాసభలో పాల్గొంటారని పేర్కొన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతతత్వ మనువాద ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించుటకు వివిధ కళారూపాల ద్వారా ప్రజలను మతతత్వానికి వ్యతిరేకంగా చైతన్యపరచాలని అన్నారు.

# విద్యార్థుల ఫౌండేషన్ లెర్నింగ్ అంచనాకు జాతీయ శాంపిల్ సర్వే

మునగాల మార్చి 30 ప్రజా జ్యోతి

దేశవ్యాప్తంగా 3వ తరగతి విద్యార్థుల ఫౌండేషన్ లిటరసీ ఉ న్యూమరసీ ( ఎఫ్ ఎల్ ఎస్ ) స్థాయిని అంచనా వేసేందుకు నిర్వహిస్తున్న శాంపిల్ సర్వేలో భాగంగా సూర్యాపేట జిల్లాలోని మునగాల మండలం ఎంపీ ఆర్ ఎస్ శ్రీనివాస నగర్ (బరాఖత్ గూడెం) పాఠశాల ఎంపిక చేయబడింది. ఈ సర్వే ద్వారా విద్యార్థుల చదవడం, అర్థం చేసుకోవడం, లెక్కలు చేయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పరిశీలించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 400 పాఠశాలల్లో సూర్యాపేట జిల్లా నుంచి 12 పాఠశాలలు ఎంపిక కాగా, వాటిలో ఈ పాఠశాల ఒకటిగా నిలవడం విశేషం. శాంపిల్ సర్వేను ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ ఎస్. లావణ్య సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సర్వేకు అబ్జర్వర్‌గా మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు విచ్చేసి, కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. బిక్షం , ఉపాధ్యాయులు ఎం . మధుబాబు పాల్గొని, సర్వే విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించారు. ఇలాంటి సర్వేలు విద్యార్థుల ప్రాథమిక విద్యా స్థాయిని అంచనా వేసి, భవిష్యత్తులో బోధన విధానాలను మెరుగుపరచడానికి ఉపయోగపడతాయి.



# ఎన్నికల ముందు ఆశాలకు ఇచ్చిన మేనిఫెస్టో ఏమైంది

## యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి దేవరకొండ

ఆలేరు మార్చి 30 ప్రజా జ్యోతి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టో పెట్టి 18 వేల రూపాయలు ఫిక్స్ వేతనం ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పిన మాట అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఆశాలకు ఎటువంటి సంప్రదింపులు జరగలేదని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి దేవరకొండ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో బి ఆర్ టి యు అనుబంధ ఆశలను నల్ల బ్యాడ్జితో నిరసన తెలుపుతూ అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో మాకు సంబంధించిన ఎటువంటి చర్చ లేకపోవడంతో ఈ నెల 28న ఉదయం 10 గంటలకు చలో హైదరాబాద్ కి పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. బి ఆర్ టి యు అనుబంధ ఆశ యూనియన్ కి పర్మిషన్ ఇచ్చి ఎక్కడికి అక్కడ ఆశలని అరెస్టు చేయడం మధ్య రాత్రి పర్మిషన్ క్యాన్సిల్ చేసి హైదరాబాద్ కి వస్తున్న ఆశలని ఎక్కడికక్కడ ఆశాలని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడానికి వ్యతిరేకిస్తున్నామన్నారు. న్యాయం చేయకుంటే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు రేణుక, జయమ్మ ,మహాలక్ష్మి ,పద్మ ,ఐలమ్మ ,స్వరాజ్యం ,సంతోష ,భార్గవి, మేఘమాల ,మహేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్

మునగాల, మార్చి 30 ( ప్రజా జ్యోతి ):



పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక సబ్‌కోటా తప్పనిసరిగా కల్పించాలని జిల్లా బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి తోకల సైదులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పాలన వ్యవస్థలో వెనుకబడిన వర్గాల మహిళలకు సరైన ప్రాతినిధ్యం దక్కకపోవడం ఆందోళనకరమని తెలిపారు. దేశ జనాభాలో మహిళలు దాదాపు 40 శాతం ఉన్నప్పటికీ, రాజకీయ రంగంలో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీ మహిళలు సామాజిక–-ఆర్థిక రంగాల్లో ఇంకా వెనుకబడి ఉండటంతో, వారికి ప్రత్యేక అవకాశాలు కల్పించకపోతే నిజమైన సమానత్వం సాధ్యమవదని అన్నారు. కేంద్రీకృతమయ్యాయని, భవిష్యత్తులో అన్ని వర్గాల మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు లభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. బీసీ మహిళలకు ప్రత్యేక సబ్‌కోటా కల్పించడం ద్వారానే సామాజిక న్యాయం ప్రతిష్ఠించబడుతుందని సైదులు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో కేంద్ర ప్రభుత్వం తక్షణ సవరణలు చేసి బీసీ మహిళలకు ప్రత్యేక కోటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, విఫలమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టులు సరికాదు..

హాలియా,మార్చి30(ప్రజా జ్యోతి)





తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టులు సరికాదని మలిదశ ఉద్యమ నాయకులు వర్ర వెంకటరెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి అన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమ సంఘాలు సోమవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మలిదశ ఉద్యమ కారులు వర్ర వెంకటరెడ్డి,వడ్డే సతీష్ రెడ్డి షేక్ హుస్సేన్, కుందారపు సైదులు,సైదాచారి లను సోమవారం ఉదయమే ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు గుర్తింపు కార్డు నెలకు రూ.25 వేల పింఛన్,250 గజాల ఇళ్ల స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్న నేటికి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయడం సరికాదన్నారు.ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి చట్టపరమైన సబ్ కమిటీని వేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

# సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా బికోజి నాయక్

తుంగతుర్తి, మార్చి 30,(ప్రజా జ్యోతి):

సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షునిగా బాపన్ భాయ్ తండా గ్రామ సర్పంచ్ బికోజి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్పంచుల ఫోరం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల సర్పంచ్ ల ఫోరం గౌరవాధ్యక్షులు గా కుంచాల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా కలకోట్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా మొరం సంధ్యా భిక్షం, కార్యదర్శిగా మల్లెపాక సాయిబాబా, కోశాధికారిగా రమేష్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బికోజి మాట్లాడుతూ..నాపై నమ్మకంతో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడుగా ఎన్నికైనందున బాధ్యత మరింత పెరిగిందని, అందరి సహకారంతో సర్పంచుల సమస్యల పరిష్కారానికి, మండల పరిధిలోని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపించడానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్య, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పలువురు సర్పంచులు మాట్లాడుతూ....మండల సమగ్ర అభివృద్ధి, గ్రామాల పురోభివృద్ధి, ప్రజల సంక్షేమం మంచి పరిపాలన సాధ్యమయ్యే విధంగా సమిష్టి కృషిని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫోరం సభ్యులు తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో మండలంలోని పలువురు గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఎంపీడీవో శేష్ కుమార్ సన్మానించారు.



# అడ్లూరు కాలనీ గ్రామసభలో రక్తం చిందిన వేళ!

ప్రజాస్వామ్య వేదికపై కర్రల మోత..

నిధులపై ప్రశ్నిస్తే నిలువునా దాడి:

కోదాడ మండలం అడ్లూరులో అల్లకల్లోలం..

ఉపసర్పంచ్, వార్డు సభ్యులపై విచక్షణారహిత దాడి.

గ్రామసభలో అధికార పార్టీ నేతల మధ్య వర్గపోరు!

కోదాడ రూరల్, మార్చి 30 (ప్రజాజ్యోతి):

ప్రజల సమస్యలు చర్చించాల్సిన, గ్రామాభివృద్ధికి మార్గదర్శకంగా నిలవాల్సిన గ్రామసభ కాస్తా రణరంగాన్ని తలపించింది. కోదాడ మండలం అడ్లూరు కాలనీలో సోమవారం నిర్వహించిన గ్రామసభలో అధికార పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదం భౌతిక దాడులకు దారితీసింది. గ్రామ నిధుల దుర్వినియోగంపై ప్రశ్నించిన పాపానికి ప్రజాప్రతినిధులపైనే కర్రలతో దాడికి తెగబడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.గ్రామ పంచాయతీకి సంబంధించిన నిధులు ఏ మేరకు వచ్చాయి, వాటిని ఏయే పనులకు ఖర్చు చేశారో వివరాలు తెలపాలని ఉపసర్పంచ్ మరియు పలువురు వార్డు సభ్యులు సర్పంచ్‌ను డిమాండ్ చేశారు. దీనిపై సమాధానం చెప్పాల్సింది పోయి, సర్పంచ్ భర్త మరియు ఆమె మామ అనుచరులతో కలిసి వాగ్వాదానికి దిగారు. మాట మాట పెరగడంతో ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పింది. ముందస్తు పథకం ప్రకారమే తెచ్చుకున్న కర్రలు, దిమ్మెలతో సర్పంచ్ వర్గీయులు ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు.

గ్రామంలో భయాందోళనలు:

గ్రామసభ మధ్యలో ఒక్కసారిగా చెలరేగిన హింసతో అక్కడ ఉన్న మహిళలు, వృద్ధులు ప్రాణభయంతో చెల్లాచెదురుగా పరుగులు తీశారు. ఈ దాడుల్లో ఉపసర్పంచ్‌తో పాటు పలువురు వార్డు సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే చికిత్స నిమిత్తం కోదాడలోని ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.సమాచారం అందుకున్న కోదాడ రూరల్ పోలీసులు తక్షణమే గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. గొడవకు కారణమైన ఇరువర్గాల ముఖ్య వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామంలో మళ్లీ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలి

హాలియా,మార్చి30(ప్రజా జ్యోతి)

విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అనుముల మండల విద్యాధికారి ముచ్చర్ల సీనయ్య అన్నారు. సోమవారం రామడుగు పాఠశాలలో బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని ఉచిత పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫామ్ నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలతో పేద విద్యార్థులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ బడులకు విద్యార్థులను పంపించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సిరెడ్డి ఉపాధ్యాయులు




మధుసూదన్,ప్రసాద్,సంతోష్,శ్రీనివాస్,జీవిత,పంచాయతీ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎఫ్ఎల్ఎస్ సర్వే నిర్వహణ



గరిడేపల్లి,మార్చి 30(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో సోమవారం ఎఫ్ఎల్ ఎస్-2026 సర్వే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిం ది. మూడో తరగతి చదువుతున్న విద్యార్థులందరినీ ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ శిరీష ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. విద్యార్థు ల ప్రాథమిక చదువు, లెక్కలు మరియు అవగాహన నైపుణ్యాల ను సమగ్రంగా అంచనా వేశారు. మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ పాల్గొని సర్వే ప్రక్రియను పరిశీలించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని మెరుగుపరచడంలో ఈ సర్వే కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సర్వే నిర్వహణలో చురుకుగా పాల్గొని, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలిపా రు. ఇలాంటి సర్వేలు విద్యా వ్యవస్థలో మార్పులకు దారితీసే ముఖ్యమైన అడుగులని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే. హైమావతి, ఉపాధ్యాయురాలు జి. దీప్తి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

పాలకవీడు, మార్చి 30(ప్రజా జ్యోతి ):
పాలకీడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశమై న సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు గుర్రం స్వప్న మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ కింద దేశవ్యాప్తంగా 10 లక్షల మంది 20 సంవత్సరాల నుండి ఆశ వర్కర్లుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాధితులకు గర్భిణీ స్త్రీలకు అదే విధంగా ఆరోగ్య వ్యవస్థకు ఆశా వర్కర్ల వెన్నుముక్క అని వివిధ అనారోగ్య కారణాల బారిన పడిన వారందరికీ సేవలు అందిస్తున్న ఆశ వర్కర్ల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 7 గంటలకే సబ్ సెంటర్ కి వెళ్లి గ్రామాలలో వీధులలో సర్వే నిర్వహించి మళ్లీ నైట్ కూడా డెలివరీ కేసులను ప్రభుత్వ దావకానాలకు తీసుకు వెళుతున్న ఆశ వర్కర్లకు గత మూడు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 2025 మార్చి 11 పార్లమెంటులో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం లో ఆశ వర్కర్లకు పారితోషికం పెంచినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి పేర్కొన్నారు. నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఎలాంటి ఉత్తరం జారీ చేయలేదని తక్షణమే పెంచిన వేతనాలు ఇవ్వాలని ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కనీస వేతనం నెలకు 18 నుంచి 20వేల వేతనం ఇవ్వాలని రెండు లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, పెండింగుల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ప్రతి ఆశ కార్యకర్తకు ప్రతి నెల 5వ తారీఖు లోపు వేతనాలు చెల్లించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరనైనది. పాలకీడు మండల ఆశా వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు గుర్రం స్వప్న , ఉపాధ్యక్షులు బి లక్ష్మి, ధనలక్ష్మి, జ్యోతి, మంజుల, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఆపదకాలంలో ఆసరాకు సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాలు సిద్ధం

### వేసవిలో పశుగ్రాస కొరత అధిగమించడానికి పశుపోషకులకు మంచి అవకాశం

### డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్

కోదాడ టౌన్,మార్చి30 (ప్రజా జ్యోతి):

కోదాడపట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో సబ్సిడీ పై పశుగ్రాస విత్తనాల అందుబాటులో ఉన్నాయి కావున పశుపోషకులు సద్వినియోగం చేసుకోగలరని ప్రాంతీయ వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి పెంటయ్య అన్నారు. అనంతరం డాక్టర్ పి పెంటయ్య మాట్లాడుతూ వేసవి వస్తుందంటేనే పశుపోషకుల గుండెల్లో భయం మొదలవుతుంది. భగ భగ మండే ఎండలతో పోటీగా మండే గడ్డి ధరలకు, గడ్డి కొనలేక, పశువుల్ని బైట తోలి మేపడానికి పచ్చిక లేక, ఎండ తాకిడి ఒక వైపు రోడ్డు ప్రమాదాలు, కరెంట్ తీగలు నీరు నిండిన బావులు ఒక వైపు పశువుల ప్రాణాలు తీయడానికి సిద్ధంగా ఉండడమే భయానికి కారణం. ఇలాంటి విపత్కర పరిస్థితులను అధిగమించడానికి పంట కోయగానే భూమి వనరులు ఉన్న పశు పోషకులు గడ్డి జొన్న పెంచుకొని వేసవిలో గడ్డికొరత అధిగమించడానికి ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పశువైద్యశాలల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచింది అన్నారు. అన్ని కాలాలను తట్టుకొని పెరిగే ఈ గడ్డి జొన్న భూమి ఉన్న



రైతులతో పాటు భూమిలేనివారు కౌలు భూమిలో కూడా వేసుకోవచ్చని గడ్డి కొనడం కంటే పెంచిన ఖర్చు చాలా తక్కువని సూచించారు. ప్రత్యేకమైన పశుగ్రాస జొన్న గడ్డి పశువులకు కావలసిన శక్తి పీచు ఇతర మూలకాలు కలిగిన బలమైన పచ్చిమేత అని ఏపాటి కొద్దిగా సౌకర్యాలున్నా రైతులు ఆలస్యం చేయకుండా గడ్డిజొన్న సాగుచేసుకోవాలని అన్నారు. పశువుకి ఆరోగ్యం, పాలదిగుబడి పుష్కలం, రైతుకేమో అదనపు ఆదాయం పశోషకులకేమో ఖర్చు తగ్గి లాభాలను పెంచే పచ్చి పశుగ్రాసాన్ని ప్రతి ఒక్కరూ వేసుకోవాలని సూచించారు. 5 కిలోల ప్యాకింగ్ తో ఉన్న గడ్డి జొన్నలు అసలు ధర కాగా. రూ 435/ కాగా రూ. సబ్సిడీ పోను. రూ 109 /-అందివ్వడం జరిగిందని చెబుతూ గడ్డిజొన్నలకు వచ్చే రైతులు ఆధార్ కార్డు, చరవాణి నెంబరు తీసుకు రావాలని, ఈ వివరాలను అదే రోజు భారత్ పశుదాన్ అప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని, తద్వారా అంతర్జాలం ద్వారా సైతం ఈ వేసవిలో ఎంత గడ్డి అదనంగా పెంచారు ఎన్ని పశువులకు లబ్ధి చేకూరింది అన్న విషయాలు ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంది అన్నారు. పశుపోషకుల అవగాహనా కార్యక్రమములో కోదాడ మండల పశువైద్యాధికారి డా బుక్యా మధు, సిబ్బంది రాజు, సాగర్, రాజేష్ వివిధ మండలాల పశుపోషకులు పాల్గొన్నారు.

## నాంపల్లిలో వీధి కుక్కలకు సరిపడ వ్యాక్సిన్ అందుబాటులో ఉంది

### నాంపల్లి మండల పశువైద్యాధికారి మదన్ మోహన్ వెల్లడి

నాంపల్లి, మార్చి,30(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో వీధి కుక్కలకు ఎటువంటి అంటువ్యాధులు రాకుండా అదేవిధంగా యాంటి రేబిస్ వ్యాధికి కూడా వ్యాక్సినేషన్ చేస్తామని, నాంపల్లిలో వీధి కుక్కలకు సరిపడా వ్యాక్సిన్ అందుబాటులో ఉందని మండల పశు వైద్యాధికారి మదన్ మోహన్ పేర్కొన్నారు. సోమవారం కుక్కలు కింద పడి మలుగుతూ మూడు కుక్కలు చనిపోయి. డాక్టర్ మాట్లాడుతూ ఇది రేబిస్ వ్యాధితో కాదు, ఫుడ్ పాయిజన్ అయినట్లుగా తెలిపారు. వీధి కుక్కలకు రేబిస్ వ్యాధి వస్తే నీళ్లు తాగకుండా ఉంటాయి. మనుషులపై ఎగరడం, మనుషులను కరవడం లాంటివి కుక్కలు చేస్తాయని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంల్ డాగ్ క్యాచర్స్ వీధి కుక్కలను ఎంత త్వరగా పట్టుకుంటే అంత త్వరగా వాటికి టెస్టులు నిర్వహించి, సరైన ట్రీట్మెంట్ చేస్తామని డాక్టర్ తెలిపారు. కుక్కల జోలికి వెళ్లకుండా ముఖ్యంగా చిన్న పిల్లలు, ముసలివారు జాగ్రత్తగా ఉండగలరని ఆయన తెలిపారు. ప్రస్తుతం అంతగా భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన ఈ సందర్భంగా అన్నారు.



# ఒక్క నిర్లక్ష్యం... కుటుంబం అంతా చీకట్లో

## రోడ్డుపై హీరోలా కాదు

## బాధ్యతగా డ్రైవ్ చేయ్

## ఒక్క యాక్సిడెంట్... జీవితాంతం శిక్ష!" -- డ్రైవర్లకు స్ట్రాంగ్ మెసేజ్

## ఇంటికి సురక్షితంగా చేరడం గెలుపు... స్పీడ్ కాదు.... జిల్లా ఎస్పీ నరసింహ

**కోదాడ టౌన్, మార్చి30 ( ప్రజా జ్యోతి):**

ఒక్క నిర్లక్ష్యం... కుటుంబం అంతా చీకట్లో అవుతుందని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య పరీక్షలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా



నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ రోడ్డు భద్రతపై మరింత దృష్టి సారించింది. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్న పోలీసులు, డ్రైవర్లలో బాధ్యతా భావం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ... వాహనం నడిపే ప్రతి డ్రైవర్ తన వాహనానికి నాయకుడని, వాహనం ఎక్కినప్పటి నుంచి దిగే వరకు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.ముఖ్యంగా 40 ఏళు దాటిన డ్రైవర్లలో చూపు మందగించడం, అధిక వేగం వంటి కారణాలతో ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రయాణించే సమయంలో మరింత అప్రమత్తత అవసరమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో డ్రైవర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ముఖ్యంగా నేత్ర పరీక్షల ప్రాముఖ్యతను గుర్తించి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు డ్రైవర్లకు అవసరమైన కంటి పరీక్షలు చేసి, తగిన సూచనలు ఇచ్చారు. వారి సేవలను పోలీసులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి డ్రైవర్ “డిఫెన్సివ్ డ్రైవింగ్” పాటిస్తూ, “నా వల్ల ఎవరికీ ప్రమాదం





జరగకూడదు” అనే సంకల్పంతో ప్రయాణించాలన్నారు. పోలీసులు ఎప్పుడూ ప్రజల మిత్రులేనని, కానీ చట్ట విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం సమాజాన్ని వేధిస్తున్న మద్యం, డ్రగ్స్ వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే త్వరగా డబ్బు సంపాదించాలని ఆశపడి మోసపూరిత పథకాలలో పడకూడదని హెచ్చరించారు.తెలియని వ్యక్తులకు డబ్బులు ట్రాన్స్ఫర్ చేయడం వల్ల సైబర్ మోసాలకు గురవుతున్నారని, స్మార్ట్‌ఫోన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువుకున్న వారు కూడా ఈ మోసాలకు బలవుతున్నారని గుర్తు చేశారు.చిన్న చిన్న గొడవలు, మద్యం మత్తులో జరిగే ఘర్షణలు జీవితాంతం నేర రికార్డులో మిగిలిపోతాయని తెలిపారు. మహిళలను వేధించడం వంటి నేరాల నుంచి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.

సమాజాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మంచి మార్పుకు భాగస్వాములు కావాలని పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సిఐ శివ శంకర్, ట్రాఫిక్ ఎస్సై బైరెడ్డి అంజిరెడ్డి, ఎస్సై సుధీర్ కుమార్ డాక్టర్స్ అశోక్ కుమార్ , మల్లీశ్వరి, తులసి, రామ్ చరణ్ , డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏర్పాటు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ కె రామారావు.**

**చిలుకూరు మార్చి 30:( ప్రజా జ్యోతి )**

కోదాడ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ కె రామారావు అధ్యక్షతన చిలుకూరు మండలంలోని సీతారామపురం గ్రామంలో సోమవారం కవనెశీట్ చర్చ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏర్పాటు మీటింగ్ జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా డిసిప్లిన్ కమిటీ చైర్మన్ రెవరెండ్.డాక్టర్.యెషయా వర్తమానం అందించారు.కోరి కమిటీ చైర్మన్ రెవరెండ్ డాక్టర్



శ్రావణ్ కుమార్ వర్కింగ్ చైర్మన్ రెవరెండ్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ కోరి కమిటీ వైస్ ప్రెసిడెంట్ గుడిబండ ఏషియా మరియు ఎలక్షన్ కమిటీ సభ్యులు ఎన్నిక నిర్వహించి, ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల ఈ అధ్యక్షులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు,చిలుకూరు మండల అధ్యక్షుడు పాస్టర్ రమేష్ , అనంతగిరి మండల అధ్యక్షులు పాస్టర్ రాజేష్, కోదాడ మండల అధ్యక్షులు ఎస్.కె . కొర్నేలి బాబు కోదాడ టౌన్ అధ్యక్షులు, పాస్టర్ సైమన్ పాస్టర్ పాల్చారి , నడిగూడెం మండల అధ్యక్షులు ఏసురత్నం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో,చిలుకూరు మండల పాస్టర్స్ నూతన కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు పాస్టర్ యేసు బాబు అధ్యక్షులు పాస్టర్ ,ఏ అబ్రహం వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ .వి పరమ జ్యోతి తో పాటు సెక్రెటరీ - పాస్టర్ సంతోష్ పాల్ ట్రెజరర్ - పాస్టర్ వై ఇస్మాయిల్. చీఫ్ కోఆర్డినేటర్ - పాస్టర్.ఆర్ జాషువా. ఎగ్జిక్యూటివ్ నెంబర్ - పాస్టర్ హానోక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాస్టర్ వి. రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా జమదగ్ని రేణుక ఎల్లమ్మ కళ్యాణం

**నార్కట్ పల్లి, మార్చి 30 ( ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి మండలం లోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో సోమవారం రామాలయం ప్రధాన పూజారి పరుగంటి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణం మహోత్సవం జరిగింది, అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు,ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య గౌడ్,, వెల్లంల గ్రామపంచాయతీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉప సర్పంచ్ నల్లబోతూ సత్తయ్య, చెరుపల్లి రఘుపతి, సోమరబోయిన నాగరాజు, చిరుమర్తి అశోక్, విశ్వనాధుల గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహం పెట్టాలి

### రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి నరసయ్య

అడ్డగూడూరు 30 (ప్రజా జ్యోతి)తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



అక్కెనపల్లి నరసయ్య ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ కుటుంబంతో కలిసి గన్ పార్క్ దగ్గర ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంకు బండ్ పై పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చాకలి ఐలమ్మ కుటుంబాన్ని ఆదుకొని వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలోని 50 సంవత్సరాల దాటిన రజకులందరికీ పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ ముని మానవులు జంపయ్య, మనవరాలు సంధ్య ఐలమ్మ,రమేష్, రాజు దుర్గాప్రసాద్, భవాని,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు మైసమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయల పునర్నిర్మాణానికి భూమి పూజ

**భూమి పూజలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టిన మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖబాబురావు,**

**భువనగిరి,మార్చ్ 30**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపల్ పట్టణంలోని,రైతు బజార్ లో పునర్నిర్మాణం చేపట్టనున్న రే ణుక ఎల్లమ్మ, బంగారు మైసమ్మ దేవాలయల నిర్మాణానికి సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహ కారంతో,భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబురావుఈ సంద ర్భంగా వారు,మాట్లా డుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజలకు,ఎన్నో రకాల సంక్షేమ పథకాల ఏర్పాటుతో పాటు,మన పూర్వీకుల ఆచార సంప్రదా యాలకు,అనుగు ణంగా దేవాల యాల అభివృద్ధి, నూతన ఆలయాల నిర్మాణానికి కృషి చేస్తు న్నదని అన్నారు.రైతులకు రాష్ట్ర ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందిస్తున్న సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్వాపురం ప్రాజెక్టులోకి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి సాగునీరు, రాగానే భువనగిరి ఎమ్మెల్యే,కాలువ అభివృద్ధి పనులు పూర్తి చేసి రైతులకు దీర్ఘకాల ప్రయోజనాలు కల్పించా రన్నారు.గత ప్రభుత్వం బస్వాపురం ప్రాజెక్టు నుండి కింద భాగానికి పోవు కాలువ పనులు దశాబ్దకాలంగా ప్రారంభిం చలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే ఎమ్మెల్యే సహకారంతో కాలువలకు మోక్షం, లభించిందని, భువనగిరి వలిగొండ, రైతులకు సకాలంలో నీళ్ళు అందుతుం దని అన్నారు.ఈ కార్యక్ర మంలో మున్సిపాలిటీ చైర్మన్ తంగెళ్ల పల్లి శ్రీవాణి రవికుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తాడూరి నరసింహ రంగ క్రిస్టయ్య,చిన్నం శ్రీను రైతు బజార్ సంఘం అధ్యక్షులు,యాట నాగరాజు ఎస్టేట్ అఫీసిసర్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# నాడు నాగార్జునసాగర్ లో నల్లగొండకు...నేడు ఏదుల రిజర్వాయర్ లో "డిండి" కి గండి

## "ఏదుల" వద్ద 436 మీటర్ల ఎత్తు నుంచే డిండి కాలువకు నీటిని వదలాలి

## లేదంటే మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు తీరని అన్యాయం

## ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఫ్లోరైడ్, ఫార్మా మూసి కాలుష్యాలే గతి

## రాచకొండకు రిజర్వాయర్ లు మంజూరు చేయాలి

## సిపిఐ మహాధర్నాలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 30, (ప్రజాజ్యోతి) : నాడు నాగార్జునసాగర్ నిర్మాణంలో నల్లగొండ జిల్లాకు కుడి ఎడమ కాలువలో జరిగిన మోసమే నేడు ఏదుల రిజర్వాయర్ వద్ద డిండి కాలువలకు నీటి సరఫరా లో మోసం జరగబోతుందని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ధ్వజమెత్తారు. సంస్థాన్ నారాయణపురం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం సిపిఐ పార్టీ, రైతు సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఏదుల రిజర్వాయర్ వద్ద డిండి కాలువలకు 440 మీటర్ల ఎత్తు నుంచి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నీటిని మళ్లించే వట్టెం రిజర్వాయర్ కు 436 మీటర్ల ఎత్తు నుంచి నీటిని సరఫరా చేయాలని ఇంజనీర్లు నిర్ణయించడమే ఇందుకు నిదర్శనమని నెల్లికంటి సత్యం స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాగార్జునసాగర్ నిర్మాణం జరిగినప్పుడు కుడి కాలువకు విద్యుత్




ఉత్పత్తి పేరుతో నిరంతరం నీటిని సరఫరా చేసే విధంగా నిర్మించారని, ఎడమ కాలువకు మాత్రం నీళ్లు రాకుండా నాటి ఇంజనీర్లు నల్లగొండ జిల్లాకు అన్యాయం చేసినారని గుర్తు చేశారు. నేడు స్వరాష్ట్రంలోనూ మహబూబ్నగర్ జిల్లా ఇంజనీర్లు ఏదుల రిజర్వాయర్ నుంచి వట్టెం ప్రాజెక్టుకు అటు నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 436 మీటర్ల ఎత్తును నుంచి నీళ్లు తీసుకునే విధంగా నిర్మాణం చేసి మోటార్లు బిగించారని, అదే ప్రాజెక్టు నుంచి డిండి కాలువలకు మాత్రం మరో నాలుగు మీటర్లు ఎత్తు (440) పెంచి నీళ్లు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. అంటే మునుగోడు, దేవరకొండ, నల్లగొండ నియోజకవర్గ ప్రాంతాలకు కృష్ణ జలాలు రాకుండా చేయడమే వాళ్ల ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ వ్యత్యాసాల వల్ల డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులు వృధాగా మిగిలిపోతాయి తప్ప కృష్ణా జలాలు రావని గుర్తు చేశారు. ఈ విషయం పత్రికలలో రావడంతో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నల్లగొండ సమావేశంలో, నీటిపారుదల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కృష్ణా జలాలు రాకుండా ఏదుల రిజర్వాయర్ వద్ద జరుగుతున్న మోసాలను వివరించినట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు, మునుగోడు నియోజకవర్గానికి ఒకవైపు ఫ్లోరిన్ మరోవైపు ఫార్మా కంపెనీల కాలుష్యం, మూసి కాలుష్యాలే గతిగా మారాయన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలుగా పుట్టడమే వారు చేసుకున్న పాపమా అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు ట్యాంకర్ల ద్వారా నీరును తెచ్చి ఎండుతున్న పొలాలకు పోస్తున్నారన్నారు. పాలకులు మారుతున్న వారి విధానాలు మారకపోవడంతో దశాబ్దాలుగా మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగు నీరు అందించే డిండి అనుబంధ ప్రాజెక్టులు పూర్తి కావడం లేదని విమర్శించారు. కెసిఆర్ మాత్రం కాలేశ్వరాన్ని మూడేళ్లలోనే పూర్తి చేసుకున్నారని గుర్తు చేశారు. చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయినా సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందాలంటే లిఫ్టులు ఏర్పాటు చేసి రాచకొండ లో రిజర్వాయర్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. గతంలోనూ తమ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఎల్బీసీ, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు రాచకొండ రిజర్వాయర్ ను పూర్తి చేయడం కోసమే సిపిఐ పార్టీ మరోమారు ఉద్యమానికి సిద్ధమైనట్లు వివరించారు. రాచకొండ రిజర్వాయర్ల కు వెంటనే డిపిఆర్ ను సిద్ధం చేసి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**రాచకొండ లో 10 టీఎంసీల నిల్వకు ప్రణాళికను సిద్ధం ..రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి**

రాచకొండ ప్రాంతంలో 10 టీఎంసీల నీటి నిల్వల కోసం రిజర్వాయర్ల ప్రణాళికలు సిద్ధం చేసినట్లు రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి స్పష్టం చేశారు. రాచకొండ లోని దేవలమ్మ నాగారం, ఆరుట్ల, దండు మైలారం ప్రాంతాలలో పది టీఎంసీల నీటి నిల్వ కోసం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. కానీ ఏదుల




రిజర్వాయర్ వద్ద డిండి కాలువలకు వచ్చే నీటి విషయంలో అక్కడి ఇంజనీర్లు మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. డిండి కాల్వలకు 440 మీటర్ల ఎత్తు నుంచి నీటిని తీసుకోవాలని నిర్ణయించడం మునుగోడుకు తీరని అన్యాయం జరగబోతున్నది తెలిపారు. డిండి అనుబంధ ప్రాజెక్టులు పూర్తిచేసినా ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చే అవకాశం లేదన్నారు. అందుకోసమే రాజకీయ పార్టీలు ప్రజలు కలిసి స్వచ్ఛందంగా ప్రజా పోరాటాలు చేసి ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని సూచిస్తున్నట్టు తెలిపారు. లేదంటే డిండి కాలువలకు కృష్ణా జలాలు వచ్చే అవకాశం లేదని గుర్తు చేశారు. ఈ విషయంలో తాను పూర్తిగా సహకరిస్తానని ఇంద్రసేనారెడ్డి స్పష్టం చేశారు. సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య యాదవ్, కురిమిద్ద శ్రీనివాస్, పల్లె శేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, కోతులాపురం సర్పంచ్ కొరిమిద్దె వినోద, నాయకులు జగన్, గణేష్, పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, ఎర్రోళ్ల లింగస్వామి, వెంకన్న, మండల కార్యవర్గ సభ్యులు, రైతు సంఘం నాయకులు, సిపిఐ కార్యకర్తలు, రైతులు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.



# అనుమతి లేని కాలుష్య కారక పరిశ్రమ తొలగించాలంటూ...! కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రైతులు





**దామరచర్ల, మార్చి 30,( ప్రజాజ్యోతి ):**

అదొక పరిశ్రమ..ఎలాంటి పేరు ఉండదు... ఏమితయారు అవుతుందో తెలియదు...ముగ్గు పౌడర్ అంటారు కొందరు... పెయింట్స్ లో కలిపే పౌడర్ అంటారు మరికొందరు...గ్రామ పంచాయతీ అనుమతి లేదు... పరిశ్రమల శాఖ పొల్యూషన్ బోర్డ్ అనుమతులు ఉన్నాయో.. లేవో కూడా తెలియదు...ఏదేమైనా దానినుండి వెలువడుతున్న డస్ట్, కాలుష్యం తో తమ పంటలు నాశనం అవుతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు.. గతంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు ఫిర్యాదు చేశారు రైతులు ... వారు పరిశీలించి నోటీసు ఇచ్చామని చేతులు దులుపుకున్నారు.. ఇక లాభం లేదని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు రైతులు. ఈ సందర్భంగా సోమవారం మీడియా ప్రతినిధులతో తమ గోడు వెళ్ళబోసుకున్నారు.. మండల కేంద్రమైన దామరచర్ల ఆవాస ప్రాంతమైన వీరభద్రపురం శివారులో మూడు సంవత్సరాల క్రితం పేరు లేని పరిశ్రమ నెలకొల్పారు. మొదట మిగ్గు మిల్లు అన్నారు కానీ అక్కడ పెయింట్లో కలిపే పౌడర్ తయారవుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు. రేయింబవళ్ళు నడిచే ఈ కర్మగారం ధూళితో, కాలుష్యంతో సమీప రైతులు తమ పత్తి,మిర్చి పంటల దిగుబడి తగ్గడం తోపాటు, రంగు మారిపోవడం వలన గిట్టుబాటు ధర రాక నష్టపోవలసిన పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ విషయంపై పరిశ్రమ యజమానికి దృష్టికితీసుకుపోయినప్పటికీ, నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇదే విషయంపై కాలుష్య నియంత్రణ మండలి బోర్డు కు ఫిర్యాదు చేయడంతో అధికారులు వచ్చి పరిశ్రమలో తనిఖీ చేసి, నోటీసు అందజేసినట్లు తమతో తెలిపారని రైతులు చెబుతున్నారు. అప్పటినుండి పగటిపూట మిల్లు నిలిపివేసి, రాత్రివేళలో తమ కార్యకలాపాలు యధావిధిగా చేస్తున్నట్టు విపరీతంగా దుమ్ము కాలుష్యం వెలువడుతుందని రైతు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై సోమవారం రైతు షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు. ఈ విషయంపై దామరచర్ల గ్రామ కార్యదర్శి ని వివరణ కోరగా సదరు పరిశ్రమకు అనుమతులు లేవని, పరిశీలించి నోటీసులు అందజేస్తామని తెలిపడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సులేమాన్ తదితరులు ఉన్నారు.



# మెనూ అమలు లేదు.. అడిగితే దుర్భాషలు..

## ప్రిన్సిపల్, ఆర్ సి ఓ పై చర్యలు తీసుకోవాలి

## ఎస్ ఎఫ్ ఐ డిమాండ్

**మిర్యాలగూడ, మార్చి 30,( ప్రజాజ్యోతి ):**

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పెట్టడం లేదు.. అడిగితే విద్యార్థినులను దుర్భషలాడుతున్నారంటూ సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో వున్న దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలు అర్ధాకలితో అలమటిస్తున్న గురుకులాల ఉన్నత స్థాయి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, విద్యార్థినీలకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఆరోపించారు .ప్రభుత్వం అందించే మెను అమలు చేయమని అడిగిన విద్యార్థిని లను ఇష్టానుసారంగా తిడుతూ ఇబ్బందులు పెట్టడం చాలా దురదృష్టకరమైన సంఘటన అని అన్నారు.ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు సరిపడా భోజనం పెట్టడం లేదని,రెండోసారి అన్నానికి వెళ్ళిన అమ్మాయిల ను అడ్డగోలుగా తిడుతు మీరు ఎక్కువ అన్నం,ఎక్కువ కూరలు తింటున్నారు ఇప్పటికే బడ్జెట్ చాలా లాస్ లో వుందని ప్రిన్సిపాల్, టీచర్స్ బెదిరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం చేశారు.గత 20రోజుల నుంచి ఎలాంటి గుడ్డు,పండు, స్నాక్స్, చికెన్,మటన్ పిల్లలు కు పెట్టలేదు. అందరు అన్నం తిన్న తరువాత మిగిలిన అన్నం తిన్న 8వ ,9వ,తరగతి విద్యార్థులను రాత్రి 8గంటలకు మోకాళ్ళ పై నిలబెట్టిన డ్యూటీ టీచర్ ను , ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలి డిమాండ్ చేస్తున్నామన్నారు.తక్షణమే మిర్యాలగూడ డివిజన్ సబ్ కలెక్టర్ , జిల్లా కలెక్టర్ గారు స్పందించాలని పేద, మధ్యతరగతి విద్యార్థులకు కడుపునిండా భోజనం అందించే విధంగా చూడాలని అన్నారు. దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల పై ఒక ప్రత్యేక విచారణ కమిటీ తో విచారణ జరిపించి ఇప్పటి వరకు పేద మధ్యతరగతి బిసి బాలికల విద్యార్థినీలను ఇబ్బదులు పెడుతున్న ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలి లేని పక్షంలో ఆందోళన లు ఉధృతం చేస్తామనిహెచ్చరించారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మూడవత్ జగన్ నాయక్,కుర్ర సైదా నాయక్,ప్రసన్న, సూర్య,బన్ని,సుబాని, అరవింద్ పాల్గొన్నారు.




# సోషల్ మీడియా పై ఆంక్షల బిల్లును వెనక్కి తీసుకోవాలి

## గట్టుప్పల మండలం బిఆర్ఎస్ కన్వీనర్ ఇడం కైలాసం డిమాండ్

**సంస్థాన్ నారాయణపురం,**



మార్చి 30, (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం సోషల్ మీడియాపై ఆంక్షలు విధించడం సరి అయింది కాదని గట్టుప్పల మండల బిఆర్ఎస్ కన్వీనర్ ఈడం కైలాసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియా పై ఆంక్షలు విధిస్తూ పెట్టిన బిల్లును వెనక్కి తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పొరపాట్లను బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియా ప్రచారంతో ప్రభుత్వం పై వ్యతిరేకత పెరుగుతుందనే సోషల్ మీడియా పై ఆంక్షలు విధిస్తూ పెట్టిన బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేక ప్రతిపక్షాలపై బూతు మాటలు మాట్లాడడం సరైనది కాదన్నారు. సోషల్ మీడియా పై పెట్టిన బిల్లును వెనక్కి తీసుకొని పరిపాలనలో ముందుకు పోవాలని కైలాసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# యుద్ధానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 4న శాంతి ర్యాలీ

**మిర్యాలగూడ, మార్చి 30,( ప్రజాజ్యోతి ):**

అమెరికా,ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై చేస్తున్న ఆధర్మా యుద్ధాన్ని ఖండిస్తూ ఏప్రిల్ 4న మిర్యాలగూడలో ప్రజాస్వామిక వాదుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు రామయ్య, సత్యనారాయణరావు, ఖాజా హమీదుద్దీన్ లు తెలిపారు.సోమవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ర్యాలీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ అమెరికా పాల్పడుతున్న అధర్మయుద్ధంతో లక్షలాదిమంది ప్రజలు ప్రాణాలుకోల్పోతున్నారని అనేక ఇబ్బందులు గురవుతున్నారని చెప్పారు. యుద్ధం కారణంగాప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభంతో పాటు, ప్రాణ నష్టం, చమురు నిల్వల కొరత ఏర్పడుతుందని చెప్పారు. అమెరికా పాల్పడుతున్న అధర్మ యుద్ధాన్ని వెంటనే నివారించాలని, ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని ప్రపంచ శాంతి నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వాదులు,నారాయణరెడ్డి,కస్తూరి ప్రభాకర్,మాలో తు దశరథ్ నాయక్, ఖాదర్ ,షరీఫ్,బాలస్వామి, కిరణ్మయి, చేగొండి మురళి యాదవ్ మహేష్, జానీ,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కులను కాలరాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం..!

## బి ఆర్ ఎస్ మండల అధికార ప్రతినిధి ధనావత్ ప్రకాష్ నాయక్




**దామరచర్ల, మార్చి 30,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాస్తుందని, ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి ధనావత్ ప్రకాష్ నాయక్ అన్నారు. నిరుద్యోగులు తెలంగాణ ఉద్యమకారులు మాజీ సర్పంచుల హామీలు నెరవేర్చాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్లనివ్వకుండా ముందస్తు అక్రమ అరెస్టు చేయడం జరిగిందన్నారు . వాడపల్లి పోలీస్ స్టేషన్లో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనని చెప్పుకొని 420 హామీలు ఇచ్చి, ఆరు గ్యారెంటీ పేరు చెప్పి ప్రజలను మోసం చేసినటువంటి రేవంత్ సర్కార్,మొదటి సంవత్సరంలోనే నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి అనేక హామీలు మాయమాటలు చెప్పి మోసం చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా ఈ కార్యక్రమం జయప్రదానికి వెళుతున్నటువంటి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి వాడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు సచిన్,లింగారెడ్డి, లింగ నాయక్ సైదులు,పున్నా నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ చట్టంపై అవగాహన .. మండల తాసిల్దార్ ఆంజనేయులు



**ఆలేరు మార్చి 30 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ సందర్భంగా ఎస్సీ ఎస్టీ చట్టంపై మండల తాసిల్దార్ ఆంజనేయులు సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారస్వామి , ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ , ఆర్ ఐ పూర్ణచంద్రరావు, ఉప సర్పంచ్ బయన్న, ఏపీవో అరుణకుమారి, హెచ్ డబ్ల్యు ఆనందు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి మీనా భాయ్, మహిళా సంఘం అధ్యక్షురాలు మమత, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరం: ఎస్సై ఉపేందర్ రెడ్డి



**చౌటుప్పల్, మార్చి 30 ( ప్రజా జ్యోతి )**

మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన ప్రమాదాలకు దారి తీస్తుందని ఎస్సై ఉపేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం చౌటుప్పల్ మండలం ఎల్లంబావి లో పోలీసు సిబ్బందితో కలిసి ఆయన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురు ద్విచక్ర వాహనదారులను గుర్తించి, వారికి జరిమానాలు విధించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. అలాగే రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్సై సూచించాం ు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు తరచుగా కొనసాగిస్తామని తెలిపారు.

# మోత్కూర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఏసీ బహుకరణ

**మోత్కూరు మార్చి 30 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఈరోజు ప్రముఖ దాతృత్వ కార్యక్రమం జరిగింది. మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి నూనెముంతల విమలా వెంకటేశ్వర్లు దంపతులు రూ. 50,000 విలువైన ఎయిర్ కండీషనర్ (ఏసీ)ను ఆలయానికి బహుకరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గర్భగుడిలో




భక్తులకు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఏసీని అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అవిశెట్టి అవిలుమల్లు, ఆలయ కమిటీ ప్రతినిధులు బుర్ర యాదయ్య, పట్టూరి అంజయ్య, బయ్యని రాజు, బుర్ర నర్సయ్య, బందేల రవి, ఉయ్యాల అంజయ్య, బోల్లేపల్లి సీతయ్య, బుర్ర కృష్ణ, తోట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

# తడకమల్ల అంబేద్కర్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా పంగ యాదగిరి,గాదె బాబు

**మిర్యాలగూడ, మార్చి 30,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామం లో గత మూడు సంవత్సరాల నుండి అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం ముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం ఆనవాయితీ వస్తుంది. అలాగే ఈ సంవత్సరం కూడా సోమవారం నూతన అంబేద్కర్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం తడకమల్ల గ్రామ శాఖ అధ్యక్షునిగా పంగ యాదగిరి, ఉపాధ్యక్షులుగా బొజ్జ వెంకటేష్, గాదె శంకర్ ప్రధాన కార్యదర్శి గా గాదె బాబు కోశాధికారిగా జిల్లా సైదులు, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. వీరికి సలహాదారులుగా గాదె సాయి,జిల్లా శ్రీను,కుల పెద్ద మనుషులు అంబేద్కర్ యూత్ ప్రతి ఒక్కరు పాల్గొన్నట్లు నూతన కమిటీ తెలిపారు.



# నూతన కార్యదర్శి శరణ్యకు సన్మానం

## పెద్ద భావి గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు

**ఆలేరు మార్చి 30 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నూతనంగా ఏర్పడిన పెద్ద బావి గ్రామ పంచాయతీ కి నూతన కార్యదర్శిగా శరణ్య సోమవారం పదవి బాధ్యతలు చేపట్టడంతో వారికి గ్రామ సర్పంచ్ వెలుపుల రజిత శ్రీరాములు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సప్పిడి ఉపేందర్, ఉపసర్పంచ్ అంజిరెడ్డి, వార్డు సభ్యులు వాకిటి మల్లారెడ్డి, జల్తారు రాజు, బండ రజిత, వెలుపుల నాగరాణి, సప్పిడి నవ్య, మాటూరూ గ్రామ కార్యదర్శి సాయికుమార్, గ్రామపంచా సిబ్బంది పాల్గొన్నారు

# జీతాలు లేక జీవనం కష్టాలు ఔట్సోర్సింగ్ సిబ్బంది గోడు

మల్లేపల్లి , మార్చి 30, (ప్రజాజ్యోతి):



నల్లగొండ జిల్లాలో మిషన్ భగీరథలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు నెలలుగా పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు పలుమార్లు తెలియజేసినా సమస్యకు పరిష్కారం లభించలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మిషన్ భగీరథ పనులను రాఘవ కన్స్ట్రక్షన్, జీవిపిఆర్, ఎస్‌కే ఎలక్ట్రికల్, బిఎంఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ సంస్థలు నిర్వహిస్తున్నాయి. అయితే ఈ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సుమారు 7 నెలలుగా జీతాలు చెల్లించలేదని తెలిపారు.జీతాలు రాకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని, అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామని ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే పెండింగ్ జీతాలను విడుదల చేసి, బాధ్యత వహించాల్సిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## వరిలో అసమానత పూత

జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలన

పాలకవీడు, మార్చి 30(ప్రజా జ్యోతి ):

పాలకీడు మండల పరిధిలోని శూన్యం పహాడ్, గుడు గుంట్ల పాలెం గ్రామాలలో 120 రోజులు పంటకాలం కలిగిన సన్న రకం వరి రకాల్లో అసమాన పూత రావడం జరిగిందని రైతులు



ఫిర్యాదు మేరకు మండల వ్యవసాయ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సూర్యాపేట వారి విజ్ఞప్తి మేరకు, డాక్టర్ వి శ్రీధర్ సీనియర్ శాస్త్రవేత్త, వృక్ష ప్రజనన్ విభాగం, కే. సంధ్య రాణి, సేద్య విభాగం వ్యవసాయ పరిశోధనస్థానం కంప సాగర్ నుంచి క్షేత్ర పరిశీలనకు సోమవారం రోజున ఆయా గ్రామాల్లో సందర్శించి ఆ రకాల యొక్క పూర్తి వివరాలను రైతులను అడిగి తెలుసుకొని, పూర్తి పంటల పరిశీలన చేయడం జరిగినది. ఆ పంటల నమూనాలను సేకరించడం జరిగింది. సేకరించిన నమూనాలను విశ్లేషించి తుది నివేదికను రెండు, రోజుల్లో జిల్లా వ్యవసాయ అధికారికి సమర్పిస్తామని తెలియజేయడం జరిగినది. ఈ క్షేత్ర పరిశీలనకు కంపెనీల ప్రతినిధులు కూడా హాజరు కావడం జరిగినది. ఈ పరిశీలనలో బి కళ్యాణ్ చక్రవర్తి మండల వ్యవసాయ అధికారి, పి గోపి, వై శ్రీకాంత్ వ్యవసాయ విస్తరణ అధికారులు, రతన్ సింగ్, కృష్ణ, కిష్టపాటి లింగారెడ్డి, సారెడ్డి రామిరెడ్డి, దొంగల వెంకటయ్య , ఇతర రైతులు హాజరు కావడం జరిగింది.

## గ్యాస్ సిలిండర్ల కోసం బారులు తీరిన జనం



నాంపల్లి, మార్చి,30(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో సోమవారం హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ వద్ద జనం గుమికూడడంతో రద్దీగా మారింది. గ్యాస్ సిలిండర్ విషయంలో వినియోగదారులకు కష్టాలు తప్పడం లేదు. గృహాలకు ఉపయోగించే గ్యాస్ సిలిండర్ కొరతగా ఉందన్న ప్రచారంలో ప్రజలు, వాహనచోదకులు బారులు తీరారు. గ్యాస్ సిలిండర్ల కోసం ఉదయం నుంచే మహిళలు, పురుషులు ఏజెన్సీల వద్ద ఎండలో ఎండలో సైతం పడిగాపులు కాస్తున్నారు. పోలీసుల బందోబస్తు నడుమ సీరియల్ ప్రకారం జనాలను గ్యాస్ కోసం పంపించారు. ఇరాన్ - అమెరికా ,ఇజ్రాయిల్ దేశాల యుద్ధ ఉద్రిక్తతల వలన మధ్యప్రాచ్యం నుండి భారత్ కు హర్మూజ్ జలసంధి వద్ద చమురు, గ్యాస్ సరఫరా ఆటంకం ఏర్పడడంతో నిలిచిపోయాయి. దీంతో ఆన్లైన్లో ముందుగా చేసుకోవాలి. అనంతరం వారం రోజులలో ఓటిపి నెంబర్ వస్తే ఆరోజు గ్యాస్ దొరికినట్లు , తీసుకోవడానికి కూడా గంటల తరబడి ఉండాల్సి వస్తుంది.

## వృత్తి విద్యలో ఇంటర్న్‌షిప్ విద్యార్థుల భవిష్యత్తు అవకాశాలకు తోడ్పడుతుంది

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి

గరిడేపల్లి,మార్చి 30(ప్రజా జ్యోతి):

వృత్తి విద్యలో ఇంటర్న్‌షిప్ విద్యార్థుల భవిష్యత్తు అవకాశాలకు తోడ్పడుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు,అగ్రికల్చర్ రంగంలో పది రోజుల ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తి చేసి స్టైఫండ్ మరియు సర్టిఫికెట్లు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రయోగాత్మక



అవగాహన మరియు నైపుణ్యాభివృద్ధి పొందుతారని తెలిపారు.ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను పెంపొందించడంలో కీలకమని ఆమె అన్నారు.విద్యార్థులు వృత్తి విద్యలో నిజమైన ప్రాక్టికల్ అనుభవం పొందడంతో తమ కెరీర్ నైపుణ్యాలను మెరుగు పరుచుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ టి.శ్రీను,కళాశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌కు బయలుదేరిన భవన నిర్మాణ కార్మికులు

నాగారం మార్చ్30 ప్రజా జ్యోతి.

నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా రాజధానికి బయలుదేరారు. రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీ ఆదేశాల మేరకు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు సరైన వేతనాలు, భద్రతా సదుపాయాలు, సంక్షేమ పథకాలు అందించడం వంటి అంశాల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.ఫణి గిరి గ్రామం నుండి పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని నినాదాలు చేస్తూ హైదరాబాద్‌కు బయలుదేరడం విశేషం. ఈ కార్యక్రమంలో నాగారం మండల కమిటీ సభ్యులు మామిడి కృష్ణయ్య, ఫణిగిరి గ్రామ కమిటీ అధ్యక్షులు బొంకూరు మల్లయ్య, ఉపాధ్యక్షులు ఎస్కే రఫీ, కార్యదర్శి రవికాంత్, కోశాధికారి గాజుల సురేష్, మరియు కమిటీ సభ్యులు అనపర్తి ఉప్పలయ్య, మాగి అవులయ్య, సంపటి సోమయ్య, గోడిశాల అనిల్ . కల్లెట్లపల్లి సూరయ్య, దాసరి కనకయ్య, లకావత్ రంగన్న, కేశవల్ల రామస్వామి, వీరస్వామి, బర్ల నాగేష్ ,తదితరులు బయలుదేరినారు




## సహకార సంఘ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, మార్చి 30 (ప్రజా జ్యోతి):

రైతులు సహకార సంఘాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకుని, తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని సంఘ పర్సనల్ ఇన్‌చార్జి మంజుల సూచించారు. సోమవారం కొక్కిరేణి సంఘ కార్యాలయంలో కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం, గణపవరం గ్రామాలకు చెందిన రైతులతో మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు సంఘం ద్వారా దీర్ఘకాలిక మరియు స్వల్పకాలిక రుణాలు అందిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రస్తుత వేసవికాలంలో రైతాంగానికి అవసరమైన యూరియాను సరిపడా అందించామని గుర్తు చేశారు. యాప్‌ను రద్దు చేసి, మునుపటిలాగే షాపుల ద్వారా యూరియాను అందించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డీసీసీబీ మునగాల బ్రాంచి మేనేజర్ వెంకటనారాయణ, కొక్కిరేణి మరియు గణపవరం సర్పంచ్‌లు దాసరి శీను, అమరబోయిన మట్టయ్య, సంఘ సీఈఓ గల్లా సుధాకర్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రావులపెంట బ్రహ్మం, పోటు వెంకట్రామయ్య, సైదులు, సంఘ సిబ్బంది ప్రశాంత్, ఎం. సైదులు, దాసరి కోటిలింగం తదితరులు మరియు వివిధ పాల్గొన్నారు.



# పౌర హక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**నాగారం మార్చి 30 ప్రజా జ్యోతి.**

పౌర హక్కుల గురించి ప్రతి ఒక్క పౌరుడు అవగాహన కలిగి ఉండాలని నాగారం ఎస్ ఐ చిరంజీవి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణానికి నేటి తరం పౌరుల ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్క పౌరుడు క్రమశిక్షణ అలవర్చుకొని భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా నిలవాలని సూచించారు. సమాజం లో ప్రతి పౌరుడు తమ హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ బుక్క శ్రీను ఉపసర్పంచ్ బొజ్జ అశోక్ బొజ్జ చంద్రయ్య. లింగయ్య వెంకన్న యాదగిరి శ్రీనివాస్ మల్లయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

## – హాస్టల్ నిద్ర’లో

## భాగంగా విద్యార్థులతో ముచ్చట

**చౌటుప్పల్, మార్చి 30 ( ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ‘హాస్టల్ నిద్ర’ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్రాం రెడ్డి సోమవారం నేలపట్లలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. హాస్టల్ అంతటా పర్యటించిన కమిషనర్ విద్యార్థుల సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివితేనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే హాస్టల్‌లోని డైనింగ్ హాల్, బాత్‌రూమ్‌లు, స్టోర్ రూమ్, రికార్డ్ రూమ్‌లను తనిఖీ చేసి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వార్డెన్ కె. సుధాకర్‌కు ఆదేశించారు. తాగునీటి సౌకర్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు.




# రాచకొండ లిఫ్టు మంజూరు చేయాలి

## డిండి ప్రాజెక్టులపై సిపిఎం నేతల ఇంటింటి ప్రచారం



**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 30, (ప్రజాజ్యోతి) : డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి శివన్న గూడెం వద్ద రాచకొండ లిఫ్ట్ ని ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 5 రోజులుగా సంస్థాన్ నారాయణపురం మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిండి ప్రాజెక్టు నిర్మాణం గురించి ప్రజలకు వివరిస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని, ఏదుల రిజర్వాయర్ వద్ద దిండి కాలువకు వచ్చే నీటి విషయంలో జరుగుతున్న అన్యాయాలపై, రాచకొండ గిఫ్ట్ ఇరిగేషన్ పై ప్రచారం చేస్తున్నారు. సోమవారం మండలంలోని పుట్టపాక, మర్రిబాయి తండా, సభావటీ తండా, కడపగండి తండా, వావిళ్ళపల్లి గ్రామాలలో రైతులు వ్యవసాయ కూలీలను కలిసి వివరించారు. ఈ సందర్భంగా రైతుల ఎండిపోయిన పొలాలను సిపిఎం నేతలు పరిశీలించారు. సాగునీరు లేకపోవడం వలన రైతుల దుస్థితి ఇలా ఉందని ఆవేదన చెందారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తేనే ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. అందుకోసం సిపిఎం పార్టీ ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమాలను చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి, నాయకులు దొంతగాని పెద్దులు, చింతకాయల నరసింహ, పిట్ట రాములు, వర్గాల చంద్రశేఖర్, దొంతగోని శంకరయ్య, కుక్కల అంజయ్య, కొమ్ము మల్లేశం, చింతకాయల లింగస్వామి జగ్గురాం, ఆంబోతు మోత్య, బోడియా తదితరులు పాల్గొన్నారు.

# విలువలకు పాతర.. స్వేచ్ఛ పేరిట విష ప్రచారాలు..!

## కట్టడి చేయటం ఆవశ్యం..!!

## హేట్ బిల్ పై అసెంబ్లీలో ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, మార్చి 30,( ప్రజాజ్యోతి ):**

రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను కొందరు దుర్వినియోగం చేస్తున్నారు.. సమాజంలో విద్వేషాలు రేపుతున్నారు.. కుటుంబాలను బజారుకీడిస్తున్నారు... దీని కట్టడి చేయటం ప్రభుత్వ బాధ్యతని అసెంబ్లీ సాక్షిగా తన వాణి వినిపించారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). సోమవారం అసెంబ్లీలో హేట్ స్పీచ్, హేట్ బిల్లుపై జరిగిన చర్చలో బి ఎల్ ఆర్ మాట్లాడారు. సామాజిక సేవ,సామాజిక బాధ్యత,సామాజిక పరివర్తన కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని కానీ ప్రస్తుతం సమాజంలో, రాజకీయాల్లో సామాజిక విలువలు పతనం అవుతున్నాయని అన్నారు. స్వార్థం,ద్వేషం పెరుగుతున్నాయన్నారు. తప్పని తెలిసినా కొందరు చట్టాలలో ఉన్న లొసుగులను అడ్డుపెట్టుకొని తమను ఎవరు ఏమి చేయలేరన్న ధైర్యంతో తప్పులు చేస్తున్నారని అన్నారు. తమ స్వార్ధ ప్రయోజనాల కోసం సమాజాన్ని విడదీస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో సిద్ధాంతాలను పక్కనపెట్టి స్వార్థ రాజకీయాల కోసం వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని వ్యక్తులతో పాటు వారి కుటుంబ సభ్యులను మహిళలను సైతం బజారున పడేస్తున్నారని, తప్పుడు ప్రచారాలతో వారి ప్రతిష్ట దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భిన్నభిప్రాయాలు ఉండటం సహజమని, కానీ కొందరు ఎదుటివారిని రాజకీయంగా ఎదుర్కోవటం కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎదుటివారిపై సోషల్ మీడియా వేదికలుగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారన్నారు. ముఖ్యంగా రాజకీయాలలో మహిళలను మరి దిగజార్చుతున్నారని, దీనివలన రాజకీయాల్లోకి రావడానికి మహిళలు జంకుతున్నారని అన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ పేరిట సోషల్ మీడియా వేదికగా విద్వేష ప్రచారాలు జరుగుతున్నాయన్నారు. సామాన్యుల నుండి బాధ్యతగల పదవిలో ఉన్నవారు కూడా విదేశాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యల వలన అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. అందుబాటులోకి వచ్చిన ఆధునిక ఏఐ టెక్నాలజీని వినియోగించుకొని వ్యక్తులను,గొంతులను మార్ఫింగ్ చేస్తూ తప్పుడు ప్రచారాలు చేసి వారి ప్రతిష్టను దిగజారుస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దీనిని కట్టడి చేసేందుకు ముందుకు వచ్చి బిల్లును తీసుకురావడం అభినందనీయమన్నారు. కమిటీ వేసి ఈ బిల్లు యొక్క విధి విధానాలను ఖరారు చేసి కట్టడి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

# పౌర హక్కుల ప్రాముఖ్యతను ప్రజలు తెలుసుకోవాలి..ఎస్సై నాగరాజు

**నూతనకల్... మార్చి 30 (ప్రజాజ్యోతి):**

పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై నాగరాజు అన్నారు.. సోమవారం మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో సర్పంచ్ జట్టంగి సరిత కృష్ణయాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులు పౌర హక్కుల ప్రాముఖ్యతను ప్రజలు తమ హక్కులను తెలుసుకొని వాటిని వినియోగించుకోవాలని సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐజిపిఓ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు సిపిఐ ఇంటింటా కార్యక్రమం



**ఆలేరు, మార్చ్ 30 ప్రజా జ్యోతి**

ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు సిపిఐ ఇంటింటా కార్యక్రమం నిర్వహించబోతుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోరగాని సత్యనారాయణ వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇండ్లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. వాటిలో ఇప్పటివరకు పేద ప్రజలు ఆనందంగా ఉంటున్నారని చెప్పారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని క్రయవిక్రయాలు జరుపోద్దని చెప్పడంతో పేద ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి అన్నారు. ఆ ఇండ్లు, స్థలాలపై విధించిన నిషేధం వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే పెద్ద ఎత్తున ఉత్యము చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, పట్టణ కార్యదర్శి ఆలేటి బాలరాజు, నాయకులు రేగు సిద్దయ్య, పల్లె శ్రీను, సూదగాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# వైవిధ్య పంటల సాగుపై రైతులకు దిశానిర్దేశం

**రైతు విజ్ఞాన కేంద్రం నోడల్ ఆఫీసర్ డా.చంద్రశేఖర్**

**గరిడేపల్లి,మార్చి 30(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోనీ పొనుగోడు గ్రామ రైతు వేదికలో వైవిధ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హుజూర్ నగర్ రైతు విజ్ఞాన కేంద్రం నోడల్ ఆఫీసర్ డా.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హజరయ్యారు.ఈ సందర్భంగా డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ, రైతులు ఒకే పంటపై ఆధారపడ కుండా వైవిధ్య పంటల సాగు వైపు మళ్లాలని సూచించారు.పంటల మార్పిడి పద్ధతులను అనుసరించ డం ద్వారా నేల ఉర్వరత పెరుగు తుందని,అలాగే రైతులకు ఆర్థిక లాభాలు మెరుగుపడతాయని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చే పంటలను ఎంచుకోవడం అవసరమని చెప్పారు.అలాగే,కూరగాయలు, పండ్లు, పప్పుధాన్యాలు,నూనె గింజల వంటి పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయ వనరులు విస్తరించవచ్చని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం వేణు,వ్యవసాయ అధికారి ప్రియతం కుమార్,ఏఈఓ మనోజ్,పిఎసిఎస్ సీఈవో ఉపేందర్,మరియు పొనుగోడు గడ్డిపల్లి,గరిడేపల్లి కీతవారిగూడెం గ్రామాల రైతులు 30 మంది పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**మాటూరు సర్పంచ్ జానే సిద్ధులు**

**ఆలేరు మార్చి 30 ప్రజా జ్యోతి**




యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో 20 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ జానే సిద్ధులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను భాగంగా గ్రామానికి వీధి వీధినా సిసి రోడ్లు మంజూరు చేయడం గత ప్రభుత్వాలు చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అన్నారు. గ్రామంలో గత ప్రభుత్వం అభివృద్ధి కుంటూ చేసిందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే గ్రామానికి ఎన్నో నిధులు మంజూరు చేశాయన్నారు. ప్రతి గల్లీకి సిసి రోడ్లు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మాటూరి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ు పాల్గొన్నారు

# పార్టీకి ద్రోహం చేసిన వారిపై కఠిన చర్యలు

**– పట్టణ అధ్యక్షుడు భారత్ లవ కుమార్**

**భూదాన్ పోచంపల్లి, మార్చి 30 (ప్రజాజ్యోతి)**



పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన భారత వాసుదేవ్ మరియు 8వ వార్డు చెందిన మచ్చ శేఖర్‌ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పట్టణ అధ్యక్షుడు భారత్ లవ కుమార్ తెలిపారు. ఇంకా ఇతర వార్డుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పార్టీకి ద్రోహం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే మున్సిపల్ 4వ వార్డు నల్ల నాగేష్, 5వ వార్డు బాత్క శంకర్, 6వ వార్డు గంజి గణేష్, 7వ వార్డు మంగళపల్లి రమేష్, 11వ వార్డు కుడికాల రామ్ నరసింహను ఇన్‌చార్జ్‌లుగా నియమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో

**మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశాలకు ఫిక్స్ డు వేతనం అమలు చేయాలి**

**18000.రూపాయలు ఇవ్వాలని డిమాండ్..**

**అమలు చేయడంలో నిర్లక్ష్యంగ వ్యవహరిస్తున్న కాంగ్రెస్**

**నల్గొండ మార్చి 30 (ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆశాలకు ఫిక్స్ డు వేతనం 18000 ఇవ్వాలని చలో అసెంబ్లీ వెళ్తున్న ఆశలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. సోమవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్గొండ నియోజకవర్గ పరిధిలోని ఆశాలంతా నల్లగొండ సుభాష్ విగ్రహం దగ్గర రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ కార్యకర్తలకు పారితోషకాలు కాకుండా ఫిక్స్ డు 18 వేల రూపాయల వేతనం ఇస్తామని ప్రకటించిందని గెలిచి రెండున్నర సంవత్సరాలు అవుతున్న హామీను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా హామీ అమలు చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ వెళుతున్న ఆశా కార్యకర్తలను ముందు రోజు రాత్రి ఇండ్ల మీద పడి మహిళలని చూడకుండా అర్ధరాత్రి అరెస్టులు చేశారని, కొంతమంది ఏదో విధంగా హైదరాబాదు వెళ్లిన తర్వాత ఆర్టీసీ క్రాస్ రోడ్ లో ర్యాలీగా వెళుతున్న ఆశ కార్యకర్తలను, సిఐటియు నాయకులు నిర్బంధించి పోలీసులు సూదులతో గుచ్చడం, గిచ్చడం లాంటి దుర్మార్గర కరమైన విధానాలను అవలంబిస్తూ అక్రమంగా అరెస్టులు చేశారని ఆరోపించారు. ప్రజా పాలన అని చెబుతూ ఉద్యమకారులపై నిర్బంధాన్ని ప్రయోగించడం సిగ్గుచేటు అని అన్నారు. ఇలాంటి నిర్బంధ చర్యలు మానుకోకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఆశాలకు ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి



సలీం , జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు సిహెచ్ అనురాధ, ఆశా వర్కర్స్ యూనియన్ తిప్పర్తి, కనగల్లు, రాములబండ , నల్లగొండ అర్బన్ లైన్ వాడ, మాన్యంచెల్క, పానగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా కార్యకర్తలు పార్వతమ్మ ,కే స్వర్ణ, వజ్రమ్మ, వీరభద్రమ్మ, ప్రేమలత, అనురాధ, జీవనజ్యోతి, ప్రమీల, రాజేశ్వరి, హేమలత, మాధవి, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సంఘం భవనం కు శంకుస్థాపన

గ్రామ సర్పంచ్ కందుల చిరంజీవి



ఆలేరు మార్చి 30 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా మహిళా సంఘం భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కందుల చిరంజీవి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దడిగ నవనీత పరశురాములు, వార్డు సభ్యులు , గ్రామస్తులు బోడ అబ్బులు, చిరబోయిన నరసింహ, ప్రవీణ్,మహిళా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో ఘనంగా నేచర్ సిటీ వెంచర్ ప్రారంభం

## ఎండి మహమ్మద్ బలిక్ అహ్మద్

## డిటిసిపి లేఅవుట్ తో సరికొత్త వెంచర్

## మంచి వాస్తుతో కూడిన ప్లాట్లు..

నల్గొండ మార్చి 30 (ప్రజా జ్యోతి)

నల్గొండ పట్టణ కేంద్రం డీవీకే రోడ్ ఎం దుప్పలపల్లి రోడ్డులో గల ఆదివారం ఎండి బలిక్ అహ్మద్ ప్రారంభించి




మాట్లాడారు..విలాసవంతమైన జీవనానికి సరికొత్త నిర్వచనం ఇవ్వనున్న ఎఫ్ఎమ్ గ్రూప్, వశిష్ట గ్రూప్ రియల్ ఎస్టేట్ రంగంలో తమ శ్రేష్ఠమైన వారసత్వాన్ని కొనసాగిస్తూ, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ బలీఖ్ అహ్మద్ నేతృత్వంలోని ఎఫ్ఎమ్ గ్రూప్, వశిష్ట గ్రూప్‌తో కలిసి తమ సరికొత్త ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్ అయిన 'నేచర్ సిటీ'ని అధికారికంగా ప్రారంభించినట్లు గర్వంగా ప్రకటిస్తోంది. మాస్టర్-ప్లాన్‌తో నిర్మించిన ఈ ప్రాజెక్ట్, పర్యావరణహితమైన ప్రశాంతత మరియు ఆధునిక విలాసాల సమ్మేళనాన్ని అందిస్తూ, ఈ ప్రాంతానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పార్ట్నర్ అండ్ డైరెక్టర్స్ సతీష్ ,పాలకూర వెంకన్న, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# రూ.859 లక్షల బడ్జెట్‌తో పోచంపల్లి అభివృద్ధికి బాటలు

## - మున్సిపల్ కమిషనర్ కె.అంజన్ రెడ్డి

## - మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు

భూదాన్ పోచంపల్లి, మార్చి 30 (ప్రజాజ్యోతి)






పోచంపల్లి పురపాలక సంఘం 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 859.25 లక్షల సాధారణ బడ్జెట్‌ను సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదం కోసం సమర్పించడం జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ కె.అంజన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు తెలిపారు. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ పురపాలక సంఘ చట్టం--2019 ప్రకారం జీతాలు, పారిశుద్ధ్యం, విద్యుత్ బిల్లులు, రుణ చెల్లింపులు మరియు హరిత హారం కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. మొత్తం ఆదాయంలో భాగంగా ఇంటి పన్నులు, స్టాంప్ డ్యూటీ, నీటి కనెక్షన్లు, ట్రేడ్ లైసెన్సులు ప్రధాన వనరులుగా ఉన్నాయి. ఖర్చులలో విద్యుత్ బిల్లులకు రూ.250.10 లక్షలు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలకు రూ.145 లక్షలు కేటాయించారు.

అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల కాలనీలు, మైనారిటీ ప్రాంతాల మౌలిక వసతుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. అదనంగా పార్కులు, వైకుంఠధామాలు, ప్రజా మరుగుదొడ్లు, డంప్ యార్డుల అభివృద్ధికి కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు రహదారి భద్రత చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మార్చి 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):






రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు రహదారి భద్రత చర్యలను కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తో కలిసి ఆయన" జిల్లా స్థాయి రహదారి భద్రత" సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లాలో ఉన్న ఆయా రహదారులు, వాటిపై ఉన్న బ్లాక్స్ స్పాట్స్, ఇప్పటివరకు సంభవించిన రోడ్డు ప్రమాదాలు, సంభవించిన మరణాలు, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను పోలీసు శాఖ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనంతరం మాట్లాడుతూ రహదారి భద్రతపై సమాజంలోని అన్ని వర్గాల వారికి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "సురక్షితంగా చేరుకోండి "కార్యక్రమం పై ఏప్రిల్ 2న నిర్వహించనున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక గ్రామ, మున్సిపల్ వార్డు సభల ద్వారా పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అంతేకాక లైసెన్స్ రిజిస్ట్రేషన్, లైసెన్సు సేవా పోర్టల్ పై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. నల్గొండ జిల్లాలో జాతీయ రహదారి నిడివి ఎక్కువగా ఉన్నందున, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ట్రామా కేర్ సెంటర్ ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. హైవే పెట్రోలింగ్, హైవేపై ప్రమాదాలు జరిగిన వెంటనే 20 నిమిషాల లోపు పోలీసు లతోపాటు, సంబంధిత శాఖల అధికారులు చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలీసులు గుర్తించిన రహదారుల బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు సంభవించకుండా గట్టి చర్యలు చేపట్టాలని, ఏప్రిల్ మొదటి వారంలోగా గుర్తించిన రహదారులపై బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ఇతర రహదారి అథారిటీలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరథ్ చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీసు యంత్రాంగం తో పాటు, జిల్లా అధికార యంత్రం తీసుకున్న చర్యల వల్ల గడచిన 18 నెలల్లో ఆయా రహదారులపై బ్లాక్ స్పాట్ల సంఖ్య ను 58 నుండి 38 తగ్గించామని, అలాగే మరణాల సంఖ్య ఏడు శాతానికి తగ్గించగలిగామని తెలిపారు. ఇటీవల కాలంలో చాలామంది మైనర్ యువకులు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనివల్ల ప్రమాదాలు



సంభవించేందుకు అవకాశం ఉందని, అందువల్ల తల్లిదండ్రులు- టీచర్ల సమావేశంలో పాఠశాల విద్యార్థులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ముకుందాపురం, మాడుగులపల్లి, నల్గొండ టౌన్, హాలియా, నకరేకల్, కొండభీమనపల్లి, దేవరకొండ, చింతపల్లి నుండి మాల్ తదితర రహదారులపై సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాల నివారణకు కు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ తో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రహదారి ప్రమాదాల నివారణకు కృషిచేసిన అధికారులు ఇతర అధికారులకు జిల్లా కలెక్టర్ ఎస్పీలు అభినందన పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, మున్సిపల్ కమిషనర్లు, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

# ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్న సిఐ ఎస్ఐ...







**హాలియా,మార్చి30(ప్రజా జ్యోతి)**

హాలియా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిఐ దేవి రెడ్డి.సతీష్ రెడ్డి ఎస్ ఐ బండి. సాయి ప్రశాంత్ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రహదారి భద్రత ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సజీవంగా చేరుకోండి రహదారి భద్రత 2026 లో చేసిన సేవలకు గాను సీఐ సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ లకు జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యం అతివేగం ట్రాఫిక్ నియమాలను పట్టించుకోక పోవడం వలన ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు.యువత అతివేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా శిక్షార్హులని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ సీఐ సతీష్ రెడ్డి ఎస్ ఐ సాయి ప్రశాంత్ లను అభినందించారు.

# జగన్‌కు అధికార యావ తప్ప మరోటి లేదు

**అమరావతి**

:వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాటలు మోసం, కుట్ర, నయవంచనకు ప్రతిరూపంగా కనిపిస్తున్నాయని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. జగన్‌కు అధికారం తప్ప ప్రజల ఆకాంక్షలు కనిపించవంటూ మండిపడ్డారు. తెలుగుజాతికి చరిత్రలో ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందన్నారు. రాష్ట్ర విభజన జరుగుతున్న సమయంలో తమలాంటి వారు ఆ సభలో ఉన్నారని, తెలుగుజాతి బాగుండాలని చంద్రబాబు పడిన తపన తాము చూశామని చెప్పుకొచ్చారు. చంద్రబాబు ఎప్పుడూ నిబ్బరం కోల్పోలేదని తెలిపారు. సీఎంగా ఉండి కూడా బస్సులో పడుకున్నారు. ఈ కార్యాలయాన్ని సీఎం కార్యాలయంగా చేసుకుని పని చేశారు. 53 సంవత్సరాలు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న వ్యక్తి చంద్రబాబు. అవతల వైపు ఎంతమంది మారినా.. ఇటువైపు చంద్రబాబు ఒక్కరే నిలబడ్డారు. రాష్ట్రం కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు.

# అడిగిన నిధులా !... మంత్రి పదవా..!?

## నిన్న...ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన రాజగోపాల్ రెడ్డి

## నేడు... సీఎం, స్పీకర్లు, మంత్రులు, పిసిసి చీఫ్ తో రాజగోపాల్ రెడ్డి లంచ్

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 30, (ప్రజాజ్యోతి) : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అడిగిన నిధులు మంజూరు చేస్తున్నారా..! ? లేక ఊరిస్తున్న మంత్రి పదవిని ఇవ్వనున్నట్లుగా ఏమైనా సంకేతాలు ఇచ్చారా ..? అని మునుగోడు లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు గుసగుసలాడుతున్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం పథకం మంజూరు చేసి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా సోమవారం అసెంబ్లీ సెంట్రల్ హాల్లో మంత్రులు ఎమ్మెల్యేలకు సన్నబియ్యంతో ప్రభుత్వం లంచ్ ఏర్పాటు చేసింది. ఈ లంచ్ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి స్పీకర్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి లతో కలిసి ఒకే టేబుల్ వద్ద మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లంచ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కనే రాజగోపాల్ రెడ్డి కూర్చొని లంచ్ లో పాల్గొన్నారు. రాజగోపాల్ రెడ్డి ఆదివారం అసెంబ్లీలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై, అభివృద్ధి నిధుల మంజూరు పై, కాంట్రాక్టర్లకు బిల్లుల కోసం సీఎం, మంత్రుల చుట్టూ ఎమ్మెల్యేలు తిరగాలా అని



నిలదీసిన సంగతి తెలిసిందే. నేడు లంచ్ సమయంలో ముఖ్యమంత్రి మంత్రులు స్పీకర్లతో కలిసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భోజనం చేయడంతో అడిగినన్ని నిధులు ఇవ్వడానికి హామీ ఇచ్చారా లేక మంత్రి పదవిపై ఏమైనా సంకేతాలు ఇచ్చారా అని మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలలో, ప్రజలలో చర్చలు సాగుతున్నాయి.

